- **First Year BT Students Prepared various models and were exhibited on the occasion of "SCIENCE DAY" held during 28th February to 3rd March 2021.**

- **Rangoli compitition was also organized in which students made DNA, Microscope etc**

- **This event was published in News Papers**



# ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి

సుల్తాన్‌బజార్, మార్చి 2 : కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులను అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదిగే విధంగా శిక్షణ ఇస్తున్నామని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరలక్ష్మి అన్నారు. మంగళవారం కళాశాల మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజిస్ట్ సొసైటీ తెలంగాణ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 3 వరకు నిర్వహిస్తున్న జాతీయ సైన్స్ దినోత్సవం -2021 మంగళవారం కొనసాగింది. మెళకువలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. రంగోలి కార్యక్రమంలో విద్యార్థినులు కళాశాల ఆవరణలో ముగ్గులను వేసి అబ్బురపరిచారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శిల్ప, మైక్రోబయాలజీ హెచ్‌వోడీ శ్రీదేవి, బయోటెక్నాలజీ ఇన్‌చార్జి పాల్గొన్నారు.



సైన్స్‌డేలో భాగంగా ముగ్గులు వేస్తున్న విద్యార్థిని



# ప్రతిభకు దోహదం వైజ్ఞానిక ప్రదర్శనలు

**ఇందిరా ప్రియదర్శిని**
**కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి**

సుల్తాన్‌బజార్, మార్చి 1: విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికితీసేందుకు శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం కళాశాల మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ విభాగాలు, మైక్రోబయాలజిస్ట్ సొసైటీ తెలంగాణ సంయుక్తాధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం-2021 నిర్వహించారు. ఇంపాక్ట్ ఆన్ ఎడ్యుకేషన్ స్కిల్స్ అండ్ వర్క్ అనే అంశం మీద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కొవిడ్-19తో పాటు పలు అంశాల మీద వైజ్ఞానిక పోస్టర్ ప్రజెంటేషన్‌ను నిర్వహించారు. ఓ విద్యార్థిని రూపొందించిన కొవిడ్ -19 పోస్టర్ ప్రజెంటేషన్ ప్రదర్శించిన విద్యార్థిని ఆమె అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థినుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఐ జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఏఎం దేశ్‌ముఖ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శిల్ప, మైక్రోబయాలజీ హెచ్ఓడీ కే శ్రీదేవి, బయోటెక్నాలజీ ఇన్‌చార్జి పాల్గొన్నారు.





విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన చిత్రాలు, కొవిడ్-19 వ్యాక్సిన్ వైజ్ఞానిక చిత్రాన్ని రూపొందించిన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరలక్ష్మి